بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 31.08.2018 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ అజ్మయీన్‌ల విశ్వాసభరిత సంఘటనల అసక్తికర ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 31.08.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ కూడ బద్రి అనుచరులే. వీరు బదర్ యుద్ధము సందర్భమున హిజ్రి 2వ సం॥ అమరులైరి. హజ్రత్ ఉమైర్ రజియల్లాహు అన్హు హజ్రత్ సాద్ బిన్ అబి వఖాస్ చిన్న సోదరులు. ఆరంభ ముస్లిములలో ఒకరు. వారి తల్లి పేరు హంన బిన్తె సుఫ్యాన్. వారు ఖురైష్ వర్గము బనూ జుహ్రకు చెందినవారు. బదర్ యుద్ధములో వారు పాల్గొనిరి. అక్కడే వారు అమరులైరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమైర్ మరియు హజ్రత్ అమర్ బిన్ మఆజ్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. బదర్ యుద్ధము గురించి ఇట్లు వ్రాయబడెను. మదీనా నుండి కొంత దూరము ప్రయాణించిన తరువాత విడిది ఏర్పాటు చేయాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. వారు అక్కడ సైన్యమును పరిశీలించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తోడుగా రావాలనే ఆసక్తితో వచ్చిన చిన్న పిల్లలను అక్కడి నుండి తిరిగి పంపబడెను. సాద్ బిన్ అబి వఖాస్ చిన్న సోదరుడు ఉమైర్ కూడ చిన్న వయస్కులే అయినందున పిల్లలను తిరిగి పంపబడుచున్న ఆదేశము వినగానే వారు సైన్యములో దాక్కొనిరి. కాని తుదకు వారి వంతు వచ్చినప్పుడు తిరిగి పోవాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ ఆదేశమును విని ఉమైర్ రోధించడం మొదలు పెట్టిరి. వారి అత్యుత్సాహమును చూచి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్‌లో పాల్గొనుటకు వారికి అనుమతినిచ్చిరి. వారి ఖడ్గము పెద్దగుండెను. ఒక కథనములో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పవిత్ర హస్తముతో వారి ఖడ్గమును సరిదిద్దిరి. హజ్రత్ ఉమైర్ బిన్ అబి వఖాస్ బదర్ యుద్ధములో 16 సంవత్సరముల వయసులో అమరులైరి.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హజ్రత్ ఖత్బ బిన్ ఆమిర్. వీరు అన్సారి అనుచులు. ఆమిర్ హుదైదహ్ కుమారులు. వీరు హజ్రత్ ఉస్మాన్ రజి. హయాంలో మృతి చెందిరి. వారి తల్లి పేరు జైనబ్ బిన్తె అమర్. వారి భార్య పేరు హజ్రత్ ఉమ్మె అమర్. వారితో ఒక కుమార్తె హజ్రత్ ఉమ్మె జమీల్ కలిగిరి. ప్రథమ, ద్వితీయ బైఅత్ రెండింటిలో వారు పాల్గొనిరి. మక్కాలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన ఆరుగురు అన్సార్ అనుచరులలో ఒకరు. అంతకుముందు ఏ అన్సారి ఇస్లాంలో చేరలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలోని బాణ నిపుణులలో హజ్రత్ ఖత్బ పరిగణించబడేవారు. వారు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. బదర్ యుద్ధములో హజ్రత్ ఖత్బ నిలకడ ఎట్లుండెననగా వారు రెండు వరుసల మధ్య ఒక రాయిని పెట్టి ఇట్లనిరి. ఈ రాయి పరుగెత్తనంత వరకు నేను పరుగెత్తను. అనగా నా ప్రాణము పోయినా సరే నేను మైదానము వీడనని షరతు విధించుకొనిరి. వారి సోదరుడు యజీద్ బిన్ ఆమిర్ వుండిరి. 70 అన్సారులతో కలిసి ఉఖ్బా బైఅత్‌లో పాల్గొనిరి. అబూహాతిమ్ ఇట్లనిరి. హజ్రత్ ఖత్బ బిన్ ఆమిర్ హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో మృతి చెందిరి. కాని ఇబ్నె హయ్యాన్ కథనము ప్రకారము వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాపత్ కాలములో మృతి చెందిరి.

ప్రస్తావించబడుచున్న మూడవ అనుచరులు హజ్రత్ షుజా బిన్ రబీఅ కుమారులు. వీరు యమామ యుద్ధములో మరణించిరి. వారిని షుజా బిన్ అబీ వహబ్ అని కూడ అంటారు. వారి వంశము బనూ అబ్దె షంస్‌నకు మిత్రపక్షముగా వుండెను. వారు పొడుగ్గా, బక్క శరీరము, వొత్తైన కేశములు కలిగి వుండిరి. ఆరంభములోనే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన గొప్ప అనుచరులలో హజ్రత్ షుజా పరిగణింపబడుతారు. ఆంహజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం అవతరణ ఆరు సంవత్సరాల తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంజ్ఞ మేరకు ఎబిసీనియా వలసదారుల ద్వితీయ బృందములో చేరి ఎబిసీనియా వెళ్లిపోయిరి. కొంత కాలము తరువాత మక్కా నివాసులు ఇస్లాంలో చేరినారనే అపోహ విని హ్రజత్ షుజా ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిరి. అనంతరం కొంత కాలము తరువాత అనుచరులు మదీనా వలసపోవాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతినిచ్చిరి. కనుక వారు కూడ తమ సోదరుడు ఉఖ్బ బిన్ వహబ్‌తో కలిసి మక్కా నగరమునకు వీడ్కోలు పలికి మదీనా వెళ్ళిపోయిరి. హ్రజత్ షుజా బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. 40 సంIIల కంటే ఎక్కువ వయసు పొంది యమామ యుద్ధములో అమరులైరి.

ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ షుజాకు ప్రచార ఉత్తరమిచ్చి, దూతగా నియమించి హారిస్ బిన్ అబి షమర్ ఘస్సాని వైపు పంపిరి. అతడు దమిష్క్ సమీపములో ఘౌతకు గవర్నరుగా యుండెను. బనూహవాజిన్‌లోని ఒక వర్గము బనూ ఆమిర్ ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధ సన్నాహాలు చేయుచున్నదని హిజ్రి 8వ సంII రబీవుల్ అవ్వల్ మాసములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వార్త అందెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 24 మంది సైనికులనిచ్చి హ్రజత్ షుజాను వారిని దండించుటకు పంపించిరి. అప్పుడు బనూ ఆమిర్ వ్యక్తులు మదీనా నుండి ఐదు రాత్రుల ప్రయాణ దూరంలో మక్కా–బస్రా మధ్య ఒక చోట గుడారము వేసుకొని వుండిరి. హ్రజత్ షుజా తమ తోటి సైనికులతో రాత్రి ప్రయాణము చేసి పగలు దాక్కొనేవారు. కావున అకస్మాత్తుగా ఉదయం వారు బనూ ఆమిర్ వద్దకు చేరుకొనిరి. అనుకోకుండా ముస్లిములను తమ తలపై చూచి బిత్తరపోయిరి. వాస్తవానికి వారు దాడికి సన్నాహాలు చేసుకొని మొత్తం సైన్యమును తీసుకొని బయలు దేరిరి. అయినను అన్నీ వీడి పారిపోయిరి. వారిని వెంబడించకూడదని హ్రజత్ షుజా తమ సైనికులను ఆదేశించిరి. వారు వీడిన యుద్ధ సామాగ్రి ఒంటెలు, మేకలను వశపరచుకొని మదీనా తీసుకొచ్చిరి. ప్రతి ఒక్క సైనికునికి 15, 15 ఒంటెలు లభించినవంటే యుద్ధ సామాగ్రి ఎంత ఎక్కువుండెనో అంచానా వేయవచ్చును. ఇతర సామాగ్రి వేరే వుండెను. అనగా శత్రువులు పూర్తి సన్నాహాలతో అన్ని రకాల యుద్ధ ఆయుధములతో వచ్చి యుండిరి.

ఇప్పుడు షమాస్ బిన్ ఉస్మాన్ అనుచరుల ప్రస్తావన జరుగును. వారి తండ్రి పేరు ఉస్మాన్ బిన్ షరీద్. హిజ్రి 3వ సంII ఉహద్ యుద్ధములో వారు మృతి చెందిరి. వారి పేరు ఉస్మాన్ కాగా షమాస్ బిరుదు. బనూ మఖ్జూమ్ వర్గములోని వారు. ఇస్లాం ఆరంభములోనే ఇస్లాంలో చేరిరి. హ్రజత్ షమాస్ బిన్ ఉస్మాన్, వారి తల్లి హ్రజత్ సఫ్యా బిన్తె రబీఅ బిన్ అబ్దె షంస్ ఎబిసీనియా వైపు రెండవ వలసలో పాల్గొనిరి. వారి తల్లి షుబా, బదర్ యుద్ధములో మరణించిన మక్కా నాయకులైన అత్బ సోదరి. ఎబిసీనియా నుండి తిరిగి వచ్చిన తరువాత వారు మదీనాకు వలస పోయిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ షమాస్ బిన్ ఉస్మాన్ మరియు హ్రజత్ హన్‌జల బిన్ అబి ఆమిర్ మధ్య సోదరభావము ఏర్పరచిరి.

హ్రజత్ షమాస్ బిన్ ఉస్మాన్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరోచితంగా యుద్ధము చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను షమాస్ బిన్ ఉస్మాన్‌ను రక్షణ కవచంగా పొందితిని. హ్రజత్ షమాస్ తనను తాను వారు సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణకవచంగా చేసుకొనిరి. తుదకు వారు తీవ్రంగా గాయపడిరి. అదే పరిస్థితిలో వారిని మదీనా తీసుకొచ్చిరి. ఇంకా వారిలో ప్రాణముండెను. వారిని హ్రజత్ ఆయిషా వద్దకు తీసుకొని రాబడెను. నా చిన్నాన కుమారున్ని నా వద్ద కాక మరొకరి వద్దకు తీసుకెళు తారా అని హ్రజత్ ఉమ్మె సల్మ అనిరి. హ్రజత్ ఉమ్మె సల్మ వద్దకే వారిని తీసుకెళ్ళాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. కనుక వారిని వారి వద్దకే తీసుకెళ్లబడెను. వారి గృహములోనే వారు మృతి చెందిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో హ్రజత్ షమాస్‌ను ఉహద్ ప్రాంతమునకు తీసుకెళ్లి వారి దుస్తులతోనే సమాధి చేసిరి. హ్రజత్ షమాస్ రజియల్లాహు తఆలా అన్‌హు 34 సంIIల వయసులో మృతి చెందిరి.

మరో అనుచరులు అబూ అబస్ బిన్ జబర్ గలరు. వారి తండ్రి పేరు జబర్ బిన్ అమర్. వీరు హిజ్రి 34వ సంII 70 సంIIల వయసులో మృతి చెందిరి. వీరు అన్సార్‌ల వర్గము బనూ హారిస్‌నకు చెందినవారు. ఇస్లాం కంటే పూర్వము మూర్ఖత్వ కాలములో వీరి పేరు అబ్దుల్ ఉజ్జా కాగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దానిని మార్చి

అబ్దుర్రహ్మాన్ అని సూచించిరి. బదర్ యుద్ధముతో పాటు వీరు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొనిరి. కాబ్ బిన్ అష్రఫ్ యూదున్ని హత్య చేసిన అనుచరులలో వీరు కూడ వుండిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబస్ మరియు హజ్రత్ అనీస్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. హజ్రత్ ఉస్మాన్ అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీలో వీరు సమాధి చేయబడిరి. ప్రవక్త సల్లం కాలములోనే హజ్రత్ అబూ అబస్ చూపు కోల్పోయిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక కర్ర బహుకరించి దీనితో చూపు పొందమని అనిరి. ఆ కర్ర వారి ముందు కాంతిని వెదజల్లేది. హుజూర్ ఇట్లనిరి. మరో కథనము ఇట్లు గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముగ్గురు అనుచరులు ప్రయాణము చేయుచుండిరి. రాత్రి చీకటి యుండెను. ఇదే విధముగా వారికి ఒక దృశ్యమును చూపగా వారి ముందు కాంతి వెలుచుండెను.

వారు అనారోగ్యానికి గురైనప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్హు వారిని పరామర్శించుటకు వచ్చిరి. అప్పుడు వారు స్పృహ కోల్పోయి వుండిరి. స్పృహలోకి రాగానే మీ ఆరోగ్యము ఎట్లున్నదని హజ్రత్ ఉస్మాన్ అడిగిరి. మేము మా ఆరోగ్యమును మంచిగానే పొందుచున్నాము. కాని ఒంటెకు గంట కట్టే త్రాడును మేము లేదా పంచిపెట్టేవారు పొరపాటున పోగొట్టినారు. ఇప్పటి వరకు మేము దానితో మోక్షము పొందలేదు.

నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కంటే తొందరగా అస్ర్ నమాజ్ చదివించేవారు మరొకరు లేకుండిరని హజ్రత్ అనస్ రజియల్లాహు తఆలా అన్హు ఉల్లేఖించిరి. అన్సార్‌లోని ఇద్దరి గృహములు మస్జిద్ నబ్వీ నుండి అందరికంటే ఎక్కువ దూరముగా వుండెను. ఒకరు హజ్రత్ అబూలబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ కాగా మరొకరు హజ్రత్ అబూ అబస్ బిన్ జబర్. అబూలబాబ గృహము ఖుబాలో వుండెను. హజ్రత్ అబూ అబస్ గృహము బనూ హారిసలో వుండెను. వీరిద్దరు అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నమాజ్ చదివి తమ జాతికి తిరిగి చేరుకోగా అప్పటి వరకు అక్కడ అస్ర్ నమాజ్ చదివేవారు కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబస్ ఉల్లేఖించిరి. అల్లాహ్ తఆలా మార్గములో తమ పాదములకు మట్టి తగిలించుకున్న వ్యక్తిపై అల్లాహ్ తఆలా అగ్నిని నిషేధించెను.

మరో అనుచరులు హజ్రత్ అబూ ఉఖైల్ బిన్ అన్సారి యుండిరి. వారి తండ్రి పేరు అబ్దుల్లాహ్ బిన్ సాలబ. హిజ్రి 12వ సంవత్సరం యమామ యుద్ధములో వారు మృతి చెందిరి. ఇస్లాం స్వీకరించకముందు వారి పేరు అబ్దుల్ ఉజ్జా యుండెను. ఇస్లాం స్వీకరించిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుర్రహ్మాన్ అని వారికి నామకరణం చేసిరి. బలీ జాతికి చెందిన ఒక వర్గము బనూ అనీఫ్‌నకు వారు చెంది యుండిరి. బదర్ యుద్ధము, ఉహద్, ఖందక్‌తో పాటు అన్ని యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట వుండిరి. యమామ యుద్ధములో హిజ్రి 12వ సం॥ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఖిలాఫత్‌లో అమరులైరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దానము చేయాలని ఆదేశించినప్పుడు రాత్రంతా పని చేసి లభించిన దానిని దానము చేయు అనుచరులలో వారు కూడ ఒకరు. వారి గురించి బుఖారిలో ఇట్లు గలదు. హజ్రత్ అబూ మసూద్ రజి. ఇట్లు ఉల్లేఖించిరి. దానము గురించి మాకు ఆదేశము అందినప్పుడు మేము హమాలీ పని చేసేవారము. అల్లామా ఇబ్నె హజర్ అస్ఖలాని ఇట్లనిరి. వీరిని 'సాహిబుస్సా' (ఒక సేరు గల వ్యక్తి) అని కూడ అంటారు. ఎందుకనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ తన ధనములోని అర్థ భాగము తీసుకొని వచ్చినప్పుడు అన్సార్‌లోని పేద ముస్లిములలో ఒక వ్యక్తి అబూ ఉఖైల్ ముందుకు వచ్చి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! రెండు సేర్ల ఖర్జూరముల బదులు నేను రాత్రంతా బావి మోట నడిపినాను. ఒక సేరు నేను నా కుటుంబ సభ్యుల కొరకు వుంచుకోగా రెండవ సేరు ఇది. అల్లాహ్, అతని ప్రవక్తకు అబూఉఖైల్ సేరు అవసరం లేదని దాంబికులనిరి. అప్పుడు అల్లాహ్ తఆలా ఇట్లనెను. الذين يلمزون المطوعين من المؤمنين في الصدقات والذين لا يجدون الا جهدهم అనగా ఆనందముతో అహమహమికతో దానము చేయు విశ్వాసుల పట్ల ఎగతాళి చేయువారే ఈ దాంబికులు. వారు తమ కష్టార్జితం తప్ప ఎలాంటి స్థోమత కలిగిలేరు. ముసైలమ కజ్జాబ్‌పై తుది దాడి చేసిన అనుచరులు వీరే. ఇబ్నె సాద్ ఇట్లు తెలిపిరి. యమామ యుద్ధము రోజున ముస్లిములలో అందరి కంటే ముందు హజ్రత్ అబూ ఉఖైల్ అనీఫీ గాయపడిరి. వారి భుజములు-హృదయము మధ్య బాణము తగిలెను. అది తగిలి వంకరైపోయెను. దానితో వారు అమరులు కాలేదు. కనుక వారిని వారి గుడారములోకి చేర్చబడెను. యుద్ధము తీవ్రరూపం దాల్చినప్పుడు అన్సార్లను యుద్ధము చేయాలని ప్రేరేపించుచున్న హజ్రత్ మాన్ బిన్ అదీ పిలుపు వారు వినిరి.

హ[జత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇట్లనిరి. అన్సార్ వద్దకు పోవుటకు హ[జత్ అబూ ఉఖైల్ సిద్ధమైరి. నేనిట్లంటిని. ఓ అబూ ఉఖైల్ మీరు కోరునదేమిటి? యుద్ధము చేయు శక్తి మీలో లేదు. పిలుచుచున్న వ్యక్తి నా పేరుతో పిలిచెనని వారనిరి. అతడు యుద్ధము చేయగల అన్సార్లను పిలుచుచున్నాడు, క్షతగాత్రులను కాదని నేనంటిని. హ[జత్ అబూఉఖైల్ ఇట్లనిరి. అతడు అన్సార్లను పిలిచినాడు. నేను గాయపడినను అన్సార్లలోని వాడనైనందుకు మోకాళ్లపై నడుచుకుంటూ వెళ్లవలసి వచ్చినను నేను తప్పక వెళుతాను. హ[జత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. హ[జత్ అబూ ఉఖైల్ తన నడుము బిగించుకొని, తన కుడి చేతిలో నగ్న ఖడ్గము పట్టుకొనిరి. ఓ అన్సార్! హునైన్ యుద్ధము వలె తమ శత్రువులపై మరల దాడి చేయండని ప్రకటించిరి. కావున అన్సార్ గుమికూడిరి. అల్లాహ్ వారిని కరుణించుగాక! ముస్లిములు అతి సాహసముతో శత్రువుల వైపు బయలు దేరిరి. తుదకు శత్రువులు ఏమి చేయలేక మైదానము వీడి ఒక తోటలో తలదాచుకొనిరి. హ[జత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. నేను అబూ ఉఖైల్‌ను చూడగా గాయపడిన వారి చెయ్యి తెగి క్రింద పడిపోయెను. వారి శరీరముపై 14 గాయాలుండెను. వాటిలోని ప్రతి గాయము తీవ్రమైనదే. అల్లాహ్ శత్రువు ముసైలమ హత్యకు గురై అక్కడ పడివుండెను. హ[జత్ అబూ ఉఖైల్ గాయాలపాలై క్రింద పడివుండిరి. వారు కొన ఊపిరితో యుండిరి. నేను వంగి వారితో ఇట్లంటిని. ఓ అబూ ఉఖైల్! లబ్బైక్ నేను సిద్ధముగా వున్నానని వారనిరి. సరిగ్గా మాట్లాడలేకున్నా విజయము ఎవరికి లభించినదని అడిగిరి. ముస్లిములు విజయము పొందినందున మీకు శుభాకాంక్షలు అని నేనంటిని. అల్లాహ్ శత్రువు ముసైలమా కజ్జాబ్ హత్యకు గురయ్యెనని నేను ప్రకటించితిని. ఇందుకు వారు ఆకాశము వైపు వ్రేలు చూపుచు అల్లాహ్‌ను పొగుడుచు తుది శ్వాస విడిచిరి. అల్లాహ్ వారిని కరుణించుగాక! అనుచరులందరి స్థాయి అంతస్థులను అల్లాహ్ పెంచుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తరువాత నేను ఇద్దరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తాను. మొదటి జనాజ గౌ॥ మౌలానా అబ్దుల్ అజీజ్ సాదిఖ్ మురబ్బి సిల్సిల బంగ్లాదేశ్ గారిది. 26 జూలై 2018వ తేదీన వారు మృతి చెందిరి. اناللهوانااليهراجعون- నాలుగవ తరగతి చదువుచుండగా వీరు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడ హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల సహవాసములో వారు శిక్షణ పొందిరి. దేశ విభజన తరువాత విదేశీ విద్యార్థులు తమ తమ దేశమునకు తిరిగి పంపబడిరి. కనుక వారు బంగాల్ వెళ్లిపోయిరి. జామిఅ అహ్మదియ్య రబ్వా నుండి షాహిద్ పట్టా పొందిన తరువాత మౌల్వీ ఫాజిల్ పట్టా పొందిరి. అనంతరం వివిధ ప్రాంతాలలో మురబ్బిగా, ముబల్లిఘ్‌గా సేవలందించిరి. పవిత్ర ఖుర్ఆన్ అనువాదము కొరకు ఏర్పడిన బోర్డులో కూడ వీరుండిరి. అల్లాహ్ మార్గములో ఖైదీగా వుండే అవకాశము కూడ లభించినది. వారి కుటుంబములలో భార్య, ముగ్గురు కామారులు, ఇద్దరు కమార్తెలతో పాటు అనేక మనుమలు, మనుమరాళ్లు వున్నారు. వారి స్థాయి అంతస్థులను అల్లాహ్ పెంచుగాక! వారి సత్కార్యములను వారి సంతానము కొనసాగించుటకు అనుగ్రహింపబడుదురు గాక!

రెండవ జనాజ ముహమ్మద్ జఫ్రుల్లాహ్ అమరులది. వీరి తండ్రి పేరు గౌ॥ బషారత్ అహ్మద్ గారు సయ్యద్ వాలా నన్కానా. 29 ఆగస్టున జిల్లా నన్కానాలో మఘ్రిబ్ సమయమున వారి దుకాణముపై దోపిడీ దొంగలు దాడి చేసిరి. వారి ఫైరింగ్ వలన వీరు అమరులైరి. اناللهوانااليهراجعون- మృతుల స్థాయి అంతస్థులను అల్లాహ్ తఆలా పెంచుగాక! వారి కుటుంబ సభ్యులకు ఓర్పు, ధైర్యము ప్రసాదించుగాక! వారి సంతానము వారి సత్కార్యములను కొనసాగించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................